## వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం



విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి: -సెప్టెంబర్ 22 న్యూస్పూర్తి శ్రేయోభిలాషు రాలు, సేవ సహృదయురాలు మహిత వాని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి అల్లుడు డోన్ రాజా టాకీస్ రాణా ప్రతాప్ స్పూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కాశీనాయన వృద్ధా శ్రమ మరియు పద్మావతి వృద్ధాశ్రమ మాల్లో, రైల్వే స్టేషన్ ప్రాంతంలో అన్నదానం ఏర్పాటు చేయించి ఎంతోమంది వృద్ధుల, అభాగ్యుల, అన్నార్తుల ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా ఆశ్రమాల వృద్ధులు మహిత వానిరెడ్డికి ఆశీస్సులు అందించగా, అన్నదానం చేయించిన రాణా ప్రతాప్ కి స్పూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత రాణా ప్రతాప్, ఎమ్ కన్వెన్షన్ మంజునాథ్ గౌడ్, స్పూర్తి సభ్యులు స్పూర్తి మధు, మోహన్ గౌడ్, నారాయణ స్వామి, కోరియోగ్రాఫర్ చరణ్, మోహన్ రెడ్డి, నవ్య హాస్పిటల్ ప్రతాప్, చాంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముప్పు నివారణలో మున్సిపల్ కమిషనర్ ముందడుగు




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న సోమవారం స్వయంగా పరిశీలించారు. పలు కాలనీల్లో పర్యటించి శానిటేషన్ పనులను సమీక్షించినఆయన సిబ్బందికి తక్షణ సూచనలు జారీ చేశారు.వరద నీరు చేరిన ప్రాంతాల్లోఅంటురోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగాఉండాలని సూచించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడం, మురుగునీటి శుద్ధి, శుభ్రత చర్యలు వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 95 ఫిర్యాదులు--?



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-: నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ప్రజల నుండి 95 ఫిర్యాదులు స్వీకరించారు.?ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, చట్ట పరిధిలో తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు.?ముఖ్యమైన ఫిర్యాదులు:?ప్యాపిలి మండలానికి చెందిన పి. శివరాజు, తన తల్లికి రాసిచ్చిన ఇంటిని మధుసూదన్ అనే వ్యక్తి బలవంతంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నాడని ఫిర్యాదు చేశారు.?నంద్యాల పట్టణానికి చెందిన హబీబ్ ఖాన్, తన నుండి రూ. 5 లక్షలు తీసుకున్న హుస్సేన్ భాషా, ఆ డబ్బు తిరిగి ఇవ్వకుండా ఇంటి నుండి గెంటేసాడని తెలిపారు.?గోస్పాడు మండలం యాలూరు గ్రామానికి చెందిన సమీరా, తమకు ఉద్యోగాలు ఇప్పిస్తానని వాహిదా అనే మహిళ డబ్బులు తీసుకుని మోసం చేసిందని ఫిర్యాదు చేశారు.?ఎస్పీ ఈ ఫిర్యాదులన్నింటిపై విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు.

## ప్రజా సమస్యల వేదికకు 6 అర్జీలు

### అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు ప్రత్యక్ష పరిష్కారం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-మున్సిపల్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరు అర్జీలు దాఖలు అయ్యాయి. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు వీటికి ప్రత్యక్షంగా స్పందిస్తూ, సమస్యలను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టారు.వేదికలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల అభ్యర్థనలను స్వీకరించారు. అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మార్గాలను సూచించగా, అభ్యర్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక పాలన ప్రతిబింబాన్ని చూపుతూ, ప్రజల నమ్మకాన్ని మరింత పెంచింది.



## అభివృద్ధి ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలి:కలెక్టర్ జి రాజకుమారి గణియా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-: జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ శాఖలు తమ ప్రాజెక్టులకు అవసరమైన భూమి వివరాలతో కూడిన స్పష్టమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సూచించారు. ?వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూముల గురించి కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా, పబ్లిక్ హెల్త్, గృహ నిర్మాణం, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, వైద్యశాలలు, క్రీడా మైదానాలు వంటి వాటికి భూమి అవసరాన్ని ఆమె ప్రస్తావించారు. ప్రతిపాదనలు సిద్ధం చేయడంలో ఆలస్యం జరిగితే సంబంధిత శాఖలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.?ఈ మేరకు, భూ కేటాయింపు రిక్విజిషన్లను అనెక్సర్-11 రూపంలో సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల ద్వారా పంపాలని ఆదేశించారు. భూముల ఫీజిబిలిటీని ఆర్డీఓలు, తహసీల్దార్లు పరిశీలించిన తర్వాత ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీకి పంపిస్తామని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులకు అడ్వాన్స్ పొజిషన్ ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ గారి దృష్టికి 220 ప్రజా అర్జీలు:సమస్యలకు తక్షణ పరిష్కారం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా , పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన 220 మంది ప్రజా అర్జీలను అధికారుల సమక్షంలో సమర్పించి, నిర్ణీత గడువులో సంతృప్తికర పరిష్కారం తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ గారు ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, వేగం, జవాబుదారీతనాన్ని ప్రధానంగా ఉంచి, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేక దృష్టితో క్లియర్ చేయాలని సూచించారు.అర్జీదారులకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల జిల్లా ర్యాంకింగ్‌లో వెనుకబడినదని గుర్తు చేస్తూ, అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.220 మంది అర్జీదారుల్లో కొన్ని ముఖ్య సమస్యలు:1. కోవెలకుంట్ల మండలం: పొలాలకు సమర్థవంతమైన నీటి సరఫరా కోసం శాశ్వత పరిష్కారం.2. రుద్రవరం మండలం: 6.8 ఎకరాల భూమి ఆన్లైన్ చేయడం.3. బేతంచెర్ల మండలం: ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు.4. పగిద్యాల మండలం: భూమి ఆక్రమం పై విచారణ చేసి న్యాయం చేయాలని కలెక్టర్ గారు సంబంధిత అధికారులకు ఈ సమస్యలను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించమని స్పష్టంగా ఆదేశించారు.కార్యాలయపు ఫైళ్ళన్నీ సంబంధిత అధికారుల సైన్‌తో ఈ ఆఫీస్ ద్వారానే సమర్పించాలని కూడా సూచించారు.

## స్కూల్ లోపల మినరల్ వాటర్ ప్లాంట్


### విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో---గదుల కొరత, నీటి సమస్యలు-అధికారుల నిర్లక్ష్యం పై తల్లిదండ్రుల ఆగ్రహం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-నంద్యాల మండలం పొన్నాపురం 19వ వార్డు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు గదుల కొరత, మరోవైపు స్కూల్ ప్రాంగణంలో ప్రభుత్వ మినరల్ వాటర్ ప్లాంట్ ఉండటంతో విద్యా వాతావరణం దెబ్బతింటోందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు.ప్రాథమికోన్నత పాఠశాల నుంచి హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయిన ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 210 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే స్థలం తక్కువగా ఉండటంతో పరిస్థితి దారుణంగా మారిందని వారు వాపోయారు. హెడ్మాస్టర్‌కు గదిలేక వరండాలో కూర్చోవడం, రికార్డులు భద్రపరచే గది లేకపోవడం, స్పోర్ట్స్ రూమ్ లేకపోవడం వంటివి విద్యార్థుల హక్కుల మీద నేరుగా దాడి చేస్తున్నాయన్నారు.గత 15 ఏళ్లుగా స్కూల్ లోపల నడుస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ వల్ల సమస్యలు మరింత పెరిగాయని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్లాంట్ కోసం వేసిన బోర్ కారణంగా స్కూల్ బోర్లు ఎండిపోతుండటంతో మార్చి నుంచి జూన్ వరకు విద్యార్థులకు, మొక్కలకు నీటి కొరత తీవ్రమవుతోందని చెప్పారు. ''స్కూల్ ప్రాంగణం లో ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు గాని, ఇతర కార్యక్రమాలు గాని ఉండకూడదని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. అయితే అధికారులే ఈ నిబంధనలను ఉల్లంఘించి విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టడం దారుణం" అని తల్లిదండ్రులు మండిపడ్డారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే తొలగించి, ఆ గదిని స్కూల్ అవసరాల కోసం బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ప్రజావేదికలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## శరన్నవరాత్రుల వేడుకలు :సుంకులమ్మ దేవాలయం ప్రత్యేక అలంకరణ

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలో పురాతన సుంకులమ్మ దేవాలయంలో అమ్మవారికి విశేష పూజలు, అలంకరణలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలియజేసింది.?దేవస్థాన కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు న్యాయవాది గోపిశెట్టి ప్రసాద్, కార్యదర్శి చిమ్మా నాగన్న, గౌరవ సలహాదారు ఎంచెర్ల నరసింహారావు, కోశాధికారి పొన్నపాటి జగన్నాథం, బైగ్గారి ప్రసాద్, బైగ్గారి వెంకట మురళి కృష్ణ ఈ వేడుకల వివరాలను వెల్లడించారు.?డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ, సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ గ్రామ దేవత సుంకుల పరమేశ్వరి అమ్మవారిని దసరా పర్వదినాల్లో దర్శించి భక్తులు అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిరోజు అమ్మవారిని, ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయం, సీతారాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.




## కడుపు నింపుతాము కన్నీళ్లు తుడుస్తాము: జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-:ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో పాల్గొన్న అర్జీదారులతో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి కలిసి భోజనం పంచుకున్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్‌కు వచ్చే అభ్యర్థుల కోసం శ్రీ కాశిరెడ్డి నాయన సత్రం ఓంకారం ఆధ్వర్యంలో అందజేసే ఉచిత భోజన కార్యక్రమంలో కలెక్టర్ కూడా పాల్గొన్నారు.అర్జీదారులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు నేరుగా వినడం ద్వారా అధికార యంత్రాంగం?ప్రజల మధ్య దూరాన్ని తగ్గించి సేవా దృక్పథాన్ని మరింత బలపరుస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అని ఆమె స్పష్టపరిచారు. "ప్రజలతో భోజనం పంచుకోవడం ద్వారా వారి మనసులోని మాటలు నేరుగా వినే అవకాశం కలుగుతుంది. ఇది ప్రజా సేవలో పారదర్శకతను బలపరుస్తుంది" అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంలో బేతంచెర్ల మండలం, ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన మధుశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తన 7.62 ఎకరాల భూమి వెనుక భాగం విషయంలో రస్తా వివాదం ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ, కోర్ట్‌లో కేసు ఉన్నప్పటికీ తాత్కాలికంగా ఆయన పొలంలో ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటామని, సంబంధిత ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని హామీ ఇచ్చారు.బాగానే బాధిత కుటుంబం సభ్యులతో కలసి చిన్నారులతో కలెక్టర్ అప్యాయంగా మాట్లాడారు. భవిష్యత్తులో చాలామంది చిన్నారులు వైద్య విద్యను అభ్యసించి డాక్టర్ కావాలనుకుంటున్నట్లు చెప్పారు; అందుకు అనుగుణంగా వారికి మెరుగైన విద్యను అందించే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు.

## జీఎస్టీ 2.0 తగ్గింపుతో ప్రతి ఇంటికీ ఉపశమనం

### ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు హర్షం





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 22-ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 తగ్గింపు నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికి ఉపశమనం కలిగిస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భాజపా ఆధ్వర్యంలో జరుగుతున్న సేవ పక్షోత్సవాల్లో భాగంగా వివేకానంద ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో అభిరుచి మధు మాట్లాడారు. పాలు, పనీర్, రొటీ, పిజ్జా బ్రెడ్, పుస్తకాలు, పెన్సిల్స్, మందులు, ట్రాక్టర్లు, టీవీలు, ఫ్రిజ్‌లు వరకు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా జీఎస్టీని తగ్గించడం ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టికి నిదర్శనమని ఆయన అన్నారు.సామాన్యుడి నుండి రైతు వరకు అందరూ లాభపడేలా మోదీ గారి నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది" అని జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ప్రముఖ ఆడిటర్లు, వైద్యులు, లెక్చరర్లు, మేధావులు పాల్గొన్నారు. వ్యాపారవేత్తలు కూడా జీఎస్టీ తగ్గింపును స్వాగతించారు.జీఎస్టీ 2.0 ముఖ్యాంశాలు:రోజు వారీ ఆహార పదార్థాలపై జీఎస్టీ 0 శాతం. డ్రై ఫ్రూట్స్, బిస్కెట్లు, కాఫీపై జీఎస్టీ 5 శాతం. మందులు, వైద్య పరికరాలపై 0?5 శాతం. ట్రాక్టర్లు, సైకిళ్లు, వ్యవసాయ యంత్రాలు 5?18 శాతం. టీవీలు, ఏసీలు, ఫ్రిజ్, వాహనాలు 18 శాతం. నోటుబుక్స్, పాఠశాల పుస్తకాలు, స్టేషనరీపై శాతం. సమావేశంలో కాసెట్టి చంద్ర, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మీరెడ్డి, రమేష్ బాబు, ఇంటి ఆది నారాయణ, నిమ్మకాయల సుధాకర్, పసుపుల రవి, అడ్డగాళ్ల మల్లికార్జున, నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య, గెలివి రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190